### ముంపు ప్రాంతంలో పర్యటించిన

# సిపిఐ బృందం

- నిరాశ్రయులైన ఇరు కుటుంబాలకు ఆర్థిక సాయం
- 24/7 సహాయక చర్యల్లో పార్టీశ్రేణులు భాగస్వామ్యం కావాలి
- పార్టీ కార్యాలయాలను పునరావాస కేంద్రాలుగా వినియోగించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా



**శామ్, జూలై27(కెరటం ప్రతినిధి)**

భారీ వర్షాలకు ముంపుకు గురైన జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో సిపిఐ జిల్లా బృందం పర్యటించింది. గోదావరి పరివాహక గ్రామమైన పినపాక నియోజకవర్గం పరిధిలోని భూర్గంపాడు కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎ.కె.సాబీర్ పాషా నేతృత్వంలోని నాయకుల బృందం గురువారం పర్యటించి గోదావరి వరద ముంపుతో ఇండ్లు నీట మునిగి కుటుంబాలను సందర్శించి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పరిధిలోని సాదనాల ఈశ్వరమ్మ, పల్లాడీ సీతమ్మలకు చెందిన ఇండ్లు నీట మునిగి ఇబ్బందులు పడుతున్న పరిస్థితిలో ఈ కుటుంబానలు సందర్శించి అత్యవసర సాయం అందించారు. అనంతరం నీట మునిగిన పత్తిచేలను సందర్శించి జరిగిన నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ గోదావరి పరివాహక ప్రాంతాలతోపాటు, జిల్లాలో ముంపు ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు విస్తృతంగా సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని, బాదితుల వివరాలు సేకరిస్తూ అధికారులకు సమాచారం అందించడంతోపాటు సహాయ, సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు పార్టీ శ్రేణులు సహాయకచర్యల్లో నిమగ్నం కావాలని సూచించారు. వర్షాల కారణంగా పేదల ఇండ్లు ధ్వంసమై నిరిశ్రయులయ్యారన్నారు. ఇదే ప్రాంతాల్లో వేలాది ఎకరాల్లో పత్తి చేలు నీట మునిగి రైతులు తీవంగా నష్టపోయారని, సాగుకోసం చేసిన అప్పులు తీరే పరిస్థితి లేకపోవడంతో రైతులు ఆందోలన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు పేదలు పడుతున్న ఇబ్బందులపై స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని, ఇండ్లు కోల్పోయిన వారికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించడంతోపాటు తక్షణ సాయం అందించాలని డిమాండ్ చేశారు. గత ఏడాది భూర్గంపాడు మండల కేంద్ర పరిధిలోని గ్రామాలు గోదావరి వరదముంపు గురయ్యారని, వీరికి మెరకప్రాంతంలో ఇండ్లు నిర్మిస్తామన్న హామీ నెరవేర్చకపోవడం వల్లే మరోసారి ముంపుకు గురికావాల్సి వచ్చిందన్నారు. జిల్లా వ్యాపితంగా మండల, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పార్టీ కార్యాలయాలను బాదిత ప్రజలకు పునరావాస కేంద్రాలుగా వినియోగించేందుకు సిద్దంగా ఉన్నామని, ప్రభుత్వ యంత్రాంగం కార్యాలయాలను సద్వినియోగపర్చాలని కోరారు. పంటలు, దెబ్బతిన్న ఇండ్లను అంచనావేసి పరిహారం అందేలా అధికార యంత్రాంగా ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. ప్రతినిధిబృందంలో సిపిఐ భూర్గంపాడు మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వర్రావు (లడ్డా), జిల్లా సమితి సభ్యులు అలవాల సీతారాంరెడ్డి, పేరాల శ్రీనివాస్, పేరం వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.













### ప్రతీ ఒక్కరూ తమ జీవిత కాలంలో కనీసం

## వంద మొక్కలను నాటండి

**వివేకవర్ధని విద్యా సంస్థల ఛైర్మెన్ లయన్ ఎం.వీ. చౌదరి**

**శామ్, జూలై27(కెరటం ప్రతినిధి)**

ప్రతీ ఒక్కరూ తమ జీవిత కాలంలో కనీసం వంద మొక్కలను నాటాలని వివేకవర్ధని విద్యా సంస్థల ఛైర్మెన్ లయన్ ఎం.వీ. చౌదరి తెలిపారు. లయన్స్ ఇంటర్నేషనల్ ఇచ్చిన పర్యావరణ పరిరక్షణ వారం పిలుపులో బాగంగా నాల్గవ రోజు గురువారం సాయంత్రం కార్యక్రమం లక్ష్మీదేవిపల్లి నలందా జూనియర్ కళాశాలలో వివేకవర్ధని విద్యా సంస్థల ఛైర్మెన్ ఎం.వీ. చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏం. వీ చౌదరి మాట్లాడుతూ మొక్కలు లేకుండా మానవ మరియూ జీవ జాతుల మనుగడే లేదన్నారు. మానవ శరీరం ఆరోగ్యంగా వుండాలంటే మొక్కల నుండీ తయారైన ఆహార పదార్థాలను మందులనే మనం వాడుతున్నామని అన్నారు. ఈ సమాజంలో ప్రతీ ఒక్కరినీ నిండు నూరేళ్ళు బతకాలని దీవిస్తారనీ, అందుకు ప్రతీ ఒక్కరూ తమ జీవిత కాలంలో కనీసంగా 100 మొక్కలైనా నాటాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి లగడపాటి రమేష్, హరిత హారం ప్రోగ్రాం ఛైర్మన్ కూర శ్రీధర్, కో ఛైర్మన్ పల్ల పోతు శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సభ్యులు కొయ్యడ నగేష్, శ్రీ విద్యా పాఠశాల కరెస్పాండెంట్ లయన్ చైతన్య కృష్ణ కళాశాల విధ్యార్థులు పాల్గొన్నారు.





### గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి

**శామ్, జూలై27(కెరటం ప్రతినిధి)**

గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె 22కు చేరుకుంది. అందులో భాగంగా కొత్తగూడెం నందు చుంచుపల్లి మండలం లక్ష్మీదేవిపల్లి మండలం గ్రామపంచాయతీ కార్మికులు తెలంగాణ తల్లికి కార్మికుల సమస్యల గురించి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యల గురించి ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని కార్మికులు కోరారు. కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు తగదని 22 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు. కార్మికులు చేస్తేనే పల్లెలు శుభ్రంగా ఉంటాయని మేము చేసిన కష్టాన్ని కూడా ప్రభుత్వం గుర్తించకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, వీరస్వామి, చాలా శ్రీనివాస్, జేఏసీ కన్వీనర్ దుంపల అమర్ నాద్, గౌరవ అధ్యక్షులు కిషోర్ కుమార్, రామకృష్ణ, సురేష్ కుమార్, దుర్గాప్రసాద్, వెంకన్న, అనిల్, ఐలయ్య, నాగేశ్వరరావు, వీర, వెంకట, వంశీ, మంజుల, కనకలక్ష్మి, పూర్ణ, ఆదిలక్ష్మి, సరోజ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.